

# రాజాం శిష్టకరణం

RSKWELFARE@GMAIL.COM

సమాచార పత్రిక

రాజాం, 2021 ఏప్రెల్ 21, బుధవారం, సంపుటి 1 - సంచిక 1 - పేజీలు 4. వెల: ఉచితం



# నిన్న దయనీయం నేడు ఆనందకరం

## ▪ అభివృద్ధి దిశగా రాజాం శిష్టకరణ సంఘ భవనం

## ▪ వెల్లువెత్తుతున్న దాతల అభిమానం



దాతల సహకారంతో అభివృద్ధి బాటలో రాజాం శిష్టకరణ సంఘ భవనం

రాజాం : రాజాం శిష్టకరణ సంఘ భవనం అభివృద్ధి బాటలోకి అడుగుపెట్టింది. నిన్నటివరకు దయనీయంగా ఉన్న ఈ భవనం నేడు ఆహ్లాద కరంగా మారుతోంది. భవనంలో విద్యుత్ వైరింగ్ చేయడంతో పాటు ఫేన్లు , విద్యుత్ లైట్లు , కిటికీలకు తలుపులు బిగించడంతో పటు కూర్చోడానికి కుర్చీలు కూడా సమకూర్చారు. భవనాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుగా సంఘ పెద్దలు శ్రీ పక్కి అప్పలదాస్ , శ్రీ పక్కి నాగేంద్రలు తీసుకున్న నిర్ణయం ఇప్పుడు మంచి ఫలితాలు కనిపిస్తోంది. వీరిరువురు తీసుకున్న నిర్నయానికి సంఘ పెద్దలు శ్రీ బలివాడ సూర్యనారాయణ , శ్రీ కొర్లాం సత్యారావు , శ్రీ డి.ఆర్. కిషోర్, శ్రీ వాంద్రంగి నాగభూషణరావు తదితరుల పెద్దల నిర్ణయం మేరకు దాతలనుంచి సహాయాన్ని ఆహ్వానిస్తున్నారు. దీంతో శ్రీ పక్కి అప్పలదాస్ శ్రీ పక్కి నాగేంద్ర , ఎంపిడిఒ శ్రీ బాసూరి శంకరరావు ఉరిటి జగదీశ్వరావు ఉరిటి శశిభూషణరావు, శ్రీ కె. బాబూరమేష్ , శ్రీమతి వై భువనేశ్వరిదేవి, శ్రీమతి బగ్గాం లీలాకుమారి (గజపతినగరం) , శ్రీ బుదరాయవలస రామకృష్ణ (కాగాం) లతో పాటు ఇతర దాతలు, యువజన విభాగంనుంచి శ్రీ ఒప్పంగి నాగేంద్రరావు బృందం కూడా భవన అభివృద్ధికి సహాయపడుతున్నారు. సంఘ కార్యదర్శి శ్రీ లోచర్ల గణపతిరావు , అధ్యక్షులు శ్రీ ఉరిటి శశిభూషణ్‌రావు, కోశాధికారి శ్రీ కె. బాబూరమేష్ , యువజ విభాగం, మహిళా విభాగంతో పాటు పిఆర్ఒ శ్రీ ఎపి శ్రీను తదితరులు సంఘాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు కంకణం కట్టుకున్నారు.

### సంఘ భవనంలో సదుపాయాలు :

విద్యుత్ ఫేన్లు , విద్యుత్ లైట్లు

డయాస్ , కుర్చీలు

మోటారుతో పుష్కలమైన మంచి నీరు

# రాజాం శిష్టకరణ సంఘం పథకాలు

## ఎందరికో జీవన మార్గాలు

రాజాం : రాజాం శిష్టకరణ సంఘం ద్వారా అమలు చేస్తున్న పథకాలు అర్హుల కుటుంబాలకు జీవన మార్గాలుగా మారాయి. రాజాం ప్రాంతీయ శిష్టకరణ సంక్షేమ సంఘ పరిధిలో రాజాం టౌన్, రాజాం రూరల్, జి. సిగడాం, వంగర, రేగిడి, సంతకవిటి మండలాలున్నాయి. ఆయా ప్రాంతాల్లో దాదాపు 500 లకు పైగా కుటుంబాలున్నాయి. వీరిలో ధనవంతులున్నారు. ఉద్యోగులున్నారు. వ్యాపారులున్నారు. అదే విధంగా పేదవారున్నారు. తమ కులానిక చెందిన పేదవారిని ఆదుకునే విధంగా అమలు చేస్తున్న పథకాలు మంచి ఫలితాలు కనిపిస్తున్నాయి. దీంతో ఈ పథకాలు నిరంతరం అమలు చేసేవిధంగా దాతలు కూడా చేయూత నిస్తున్నారు. ఇందులో బాగంగా నెలవారీ అమృతకలశం పథకం అమలు చేయడంతో పాటు ఆరోగ్య సమస్యలు ఎదురైతే ఆర్ధికంగా చేయూతనిచ్చే పథకాలు, మరణించే సమయంలో అందిచే సాయం, పెళ్లిల్లు జరుపుకునే సమయంలో అందించే సాయం, సంక్రాంతి సమయంలో అందించే సాయం ఎంతోమంది కుటుంబాలకు ఆదుకుంటోంది.

### 1) అమృతకలశం.

1) ఈ పథకం లో పేద శిష్టకరణ కుటుంబాలకు ప్రతీనెలా 3వతారీఖులోగా ఒక్కో కుటుంబానికి 10 కేజీల బియ్యం, 1కేజి పంచదార, అరకేజి కందిపప్పు, కేజీ గోధుమపిండి మరియు ఒక ఉప్పుపేకెట్ అందజేయడం జరుగుతోంది..గత 11సంవత్సరాలుగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో 2010 లో 5 కుటుంబాలు అందుకుంటే..2021 సం.లో 22 కుటుంబాలకు అందజేయడం జరుగుతోంది. దీనికయే ఖర్చు ప్రతినెలా దాతలనుంచి సేకరించడం జరుగుతోంది. దిగ్విజయంగా నిర్వహించబడుతోంది.

### సాయం

2) శిష్టకరణాలలో పేదవారెవరైనా మరణించినచో వెంటనే రూ 2000/- అంతిమకార్యాలకు సహాయం అందజేయడం జరుగుతోంది.

3) కరోనా లాక్ డౌన్ సమయంలో ఉపాధి కోల్పోయిన ప్రైవేటు ఉపాధ్యాయులు..ఉద్యోగులు..మొ.వారికి రూ. 29500/- ఖర్చుతో సుమారు 60 మందికి నిత్యావసరాల కిట్టులు పంపిణీ చేయడం జరిగినది..అయితే ఇది నేరుగా ఆ కిరాణాషాపునుంచి వారు తీసుకునే విధంగా చేయడం జరిగినది.

4) అలాగే పేద శిష్టకరణాల ఇంటిలో పెళ్ళి జరుగుతున్నట్టయితే కొంత ధనసహాయం చేయడం జరుగుతోంది.

5) రాజాం సంఘం పరిధిలో సుమారు 500 శిష్టకరణ కుటుంబాలవారున్నారు. వారంతా ఏకతాటిపై ఐకమత్యంగా ఉంటూ ఇలాంటి సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఇందుకు అమృతకలశం కార్యవర్గంతో పాటు సంఘ కార్యవర్గం నిరంతర సేవలు అందిస్తున్నారు.

## రాజాం ప్రాంతీయ శిష్టకరణ సంక్షేమ సంఘ కార్యవర్గం

**అధ్యక్షులు**
ఉరిటి శశిభూషణరావు

**ప్రధాన కార్యదర్శి**
లోచర్ల గణపతి

**కోశాధికారి**
కుప్పిలి బాబూరమేష్

**ఉపాధ్యక్షులు**
పక్కి నాగేంద్ర
ఉరిటి జగదీశ్వరరావు
కళ్లేపల్లి శ్రీనివాసరావు

**సహాయ కార్యదర్శులు**
వి. రాజశేఖర్
డి. జి. ప్రసాద్

**యువజన అధ్యక్షులు**
వి.నాగేంద్రరావు
**కార్యదర్శి**
పి. రమేష్ పట్నాయక్
**కన్వీనర్లు**
కె. రమేష్
కె. మధుసూధనరావు
యు. రాజేష్

**శాస్వీత కన్వీనర్**
పక్కి అప్పలదాస్

**గౌరవ అధ్యక్షులు**
బి.వి. సూర్యనారాయణ
కె. సత్యారావు
డి.ఆర్. కిషోర్

**లీగల్ అడ్వైజర్లు**
కె. కొండలరావు
ఆర్‌సిహెచ్ జయదేవ్
ఎ. సత్యనారాయణ

**ఆడిటర్స్**
డి.ఆర్. కిషోర్
యు. యసోదన్
పి. ప్రహ్లోదరావు
బి. చంద్రమౌళి

**పి ఆర్ ఒ**
ఎ పి శ్రీను
అండ్
ఎగ్జిక్యూటివ్ మెంబర్లు

**మహిళా అధ్యక్షులు**
పి. హేమలత
**సహాయకులు**
కోరాడ శిరీష
కె. కల్పవల్లి
కె. రాజ్యలక్ష్మి

# రాజాం ప్రాంతీయ శిష్టకరణ సంఘ సభ్యులకు విన్నపం

*మన సంఘం ద్వారా జరుగుతున్న కార్యక్రమాలు అందరికీ తెలియజేయాలన్న లక్ష్యంతో ఈ పత్రికను రూపొందించడం జరిగిందని మీ అందరికీ తెలియజేస్తున్నాను. అభిమానులకు, సహాయకులకు మరింత ప్రోత్సాహం కల్పించాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇది కేవలం ఉచిత పత్రిక. అందరికీ పి డి ఎఫ్ రూపంలో పంపే చర్యలో భాగంగా ఈరోజు నుంచి ప్రారంభించడమైనదని మీకు తెలియజేస్తున్నాను. దీనిపై మీ అభిప్రాయాలు తెలియజేయగలరు. ఈ పత్రికలో ఎటువంటి విమర్శలు, ప్రతి విమర్శలు అనుమతించబడదు. కేవలం ప్రోత్సాహకం కోసమే ఏర్పాటు చేయడమైనది. ఈ పత్రిక మన సంఘ శాస్వత కన్వీనర్ శ్రీ పక్కి అప్పలదాస్ గారి ఆధ్వర్యంలో నిర్వహించబడునని తెలియజేస్తూ...* ఇందుకు సహాయకులుగా ఉరిటి జగదీశ్వరావును, వప్పంగి నాగేంద్రరావును, కల్లేపల్లి శ్రీనివాసరావును, ఎ. పి శ్రీనువాసరావును, కుప్పిలి రమేష్‌లను నియమించడం జరిగిందని తెలియజేస్తున్నాను. అభినందనలతో....

శశిభూషణ్ రావ్ 8341666607